జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం 18 నవంబర్ 2026 పేజీలు : 8

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలి



దరఖాస్తుల నమోదులో తప్పులకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు

10

చెన్నూరు అభివృద్ధికి రూ.800 కోట్లతో బాటలు

అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం: మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి

1,223 మందికి కొత్త చేయూత పింఛన్లు పంపిణీ.. 78 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు

17

రూ.3.30 కోట్లతో బీసీ బాలికల సంక్షేమ వసతి గృహం ప్రారంభం

వచ్చే వారంలో చెన్నూరుకు ఆర్టీసీ బస్ డిపో.. 68 బస్సులు





పీవీటీజీ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

2,128 కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం పూర్తి..

మరో 970 ఇళ్లకు ప్రతిపాదనలు

జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ నవంబర్ 17 ప్రజా జ్యోతి జిల్లాలోని ఆదిమ తెగలైన కొలాం, తోటి (పీవీటీజీ) గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో పీవీటీజీ తెగల పటేళ్లు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐటీడీఏ ఉట్నూర్ పీఓ మంద మకరందు, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, ఆర్డీఓ లోకేశ్వర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్‌మన్, ప్రధానమంత్రి జుగా పథకాల ద్వారా పీవీటీజీ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు

9

కేటీఆర్ ఆస్తుల పెరుగుదలపై ప్రజలకు నిజాలు చెప్పాలి



రూ.5 కోట్ల నుంచి రూ.125 కోట్లకు ఎలా పెరిగాయి?

తెలంగాణ యువతకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మాజీ ఐటీ మంత్రిపై ఉంది : పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

3

మస్కాపూర్ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శంకుస్థాపన

జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు
రాగం విజ్ఞత, కన్నల్వార్ నవీన్ లకు ఘన సన్మానం...

ఖానాపూర్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి) ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికి మరియు విద్యార్థుల చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించడానికి కట్టుబడి ఉన్నామని అన్నారు. విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామని అన్నారు. అనంతరం, జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాల నుండి క్రీడాకారులు పాల్గొన్న జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 10వ తరగతి విద్యార్థిని రాగం విజ్ఞత 17వ స్థానం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విజ్ఞతను శాలువాతో సత్కరించి, మెడల్ బహూకరించారు. అలాగే, ఇదే పాఠశాల నుండి జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొన్న మరో విద్యార్థి కన్నల్వార్ నవీన్ కు శాలువా కప్పి ఘనంగా



సన్మానించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించడం గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్, సర్పంచ్ దోనికేని లక్ష్మీ దయానంద్, ఉపసర్పంచ్ దొనికేని వెంకటేష్, గ్రామఅభివృద్ధి అధ్యక్షులు కృష్ణ, కార్యదర్శి రాజు, ఉపాధ్యాయులు వెన్నం అంజయ్య, షేక్ ఇమ్రాన్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మస్కాపూర్ శివాలయంలో భక్తిశ్రద్ధలతో దీపారాధన.
ఆధ్యాత్మిక జీవనమే ప్రగతికి సోపానమన్న పండితులు సందీప్ శర్మ

ఖానాపూర్ నవంబర్ 17(ప్రజా జ్యోతి)ఖానాపూర్ మండలం మస్కాపూర్ లోని శివాలయంలో సోమవారం రాత్రి మహిళా భక్తుల ఆధ్వర్యంలో సామూహిక దీపారాధన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, నేత్రపర్వంగా జరిగింది. మహిళా భక్తులు ఆలయ ప్రాంగణంలో అందమైన ముగ్గులు వేసి, పూలతో అలంకరించి, మట్టి ప్రమిదలలో దీపాలను వెలిగించి పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని ప్రముఖ పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ ఆధ్యాత్మిక ప్రవచనం చేస్తూ, నేటి ఆధునిక ఉరుకుల పరుగుల జీవితంలో మనిషి ఒత్తిడిని జయించి మానసిక ప్రశాంతతను పొందాలంటే ఆధ్యాత్మిక చింతన, దైవభక్తి ఎంతో అవసరం అన్నారు. భక్తిభావం అనేది కేవలం పూజలకే పరిమితం కాకుండా, మనలో ఆత్మవిశ్వాసాన్ని, సత్ప్రవర్తనను పెంపొందించాలని, దైవంపై విశ్వాసంతో, ధర్మబద్ధ మైన జీవన విధానాన్ని అలవరచుకుంటే జీవితంలో ఎదురయ్యే



ఎలాంటి సవాళ్లనైనా అధిగమించి మనిషి సులభంగా ముందడుగు వేయవచ్చునని భక్తులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం ఆలయ ప్రాంగణమంతా శివనామస్మరణతో, విశ్వనాథాష్టక స్తోత్ర పఠనంతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొనికేని లక్ష్మీ దయానంద్, గ్రామ మహిళలు, చిన్నారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

తహసిల్దార్ కార్యాలయం మంచిర్యాలలో టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం

మంచిర్యాల, 17, నవంబర్ (ప్రజాజ్యోతి):టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మంచిర్యాల యూనిట్ లోని తహసిల్దార్ కార్యాలయం మంచిర్యాలలో పనిచేస్తున్న 25 రెవెన్యూ డిపార్ట్మెంట్ నాన్ గెజిటెడ్ ఉద్యోగులు సభ్యత్వం తీసుకున్నారు ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో టిఎన్జీవో సంఘం ఎల్లవేళలా కృషి చేస్తుందని మరియు మంచిర్యాల జిల్లాలోని ఇంకా మిగిలిన యూనిట్లో సభ్యత్వ నమోదును అతి తొందరలోనే పూర్తి చేసి పూర్తిచేసి రాష్ట్రంలోనే మన మంచిర్యాల జిల్లా మొదటి స్థానంలో ఉంటున్తుందని అన్నారు . అదేవిదంగా రాష్ట్రం లోనే మంచిర్యాల జిల్లా ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న



మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ కార్యదర్శి అజయ్ ఉపాధ్యక్షులు ప్రకాష్ రెవెన్యూ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆసరా పెన్షన్ ప్రొసీడింగ్స్ అందజేసిన సర్పంచ్‌కు ఘన సన్మానం



ఇచ్చోడ 17నవంబర్ (ప్రజాజ్యోతి) ఇచ్చోడ మండలంలోని దుబార్పేట్ గ్రామపంచాయతీ పరిధిలో ఆసరా పెన్షన్ మంజూరైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసిన సందర్భంగా గ్రామ సర్పంచ్ కత్లే ప్రవీణ, పంచాయతీ కార్యదర్శి హిమబిందును పెన్షన్ లబ్ధిదారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కత్లే ప్రవీణ, పంచాయతీ కార్యదర్శి హిమబిందు, వార్డు మెంబర్ పవన్, గ్రామ పటేల్ జోతీరాం, గంగారాం పటేల్ పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా పెన్షన్ లబ్ధిదారులు తమకు పెన్షన్మంజూరులో సహకరించి ప్రొసీడింగ్స్ అందజేసినందుకు సర్పంచ్ కు కార్యదర్శికి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పెంబి మండల కేంద్రంలో నూతన పెన్షన్ల మంజూరు పత్రాలు, కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





ఖానాపూర్(పెంబి) నవంబర్ 17 (ప్రజా జ్యోతి)పెంబి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా మంజూరైన పెన్షన్ల మంజూరు పత్రాలను, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కులను ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు ఆర్థికంగా అండగా నిలుస్తాయని, ఆడపిల్లల వివాహాలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కుటుంబాలకు ఎంతో తోడ్పాటునందిస్తున్నా యని పేర్కొన్నారు. అలాగే పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభించనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి పేద కుటుంబానికి భద్రత, భరోసా కల్పించనుందని తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భంలో ఆ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా ఆర్థికంగా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే గారు వివరించారు.ప్రజా సంక్షేమం, పేద కుటుంబాల ఆర్థిక భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెపల్లి సత్యనారాయణ స్వామి మాజీ మార్కెట్ చైర్మన్ పుప్పాల శంకర్ లతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన సంక్షేమపథకాలు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం తోటే సాధ్యం

ఖానాపూర్ పట్టణంలో నూతన పెన్షన్ల మంజూరు పత్రాలు,

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ లొ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి

ఖానాపూర్ నవంబర్ 17(ప్రజా జ్యోతి) బడుగు బలహీన వర్గాల సంక్షేమ పథకాల అమలు ప్రజా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమని ఖానాపూర్ పట్టణంలో నూతనంగా మంజూరైన పెన్షన్ల మంజూరు పత్రాలను, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కులను ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ పంపిణీ చేసిన సందర్భంగా అన్నారు రానున్న రోజుల్లో వృద్ధాప్య పెన్షన్ సైతం అందజేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలుపుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు ఆర్థికంగా అండగా నిలుస్తాయని, ఆడపిల్లల వివాహాలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కుటుంబాలకు ఎంతో తోడ్పాటునందిస్తున్నాయని పేర్కొన్నారు.అలాగే పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభించనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి పేద కుటుంబానికి భద్రత, భరోసా కల్పించనుందని తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భంలో ఆ కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా ఆర్థికంగా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే బొజ్జు





పటేల్ వివరించారు.ప్రజా సంక్షేమం, పేద కుటుంబాల ఆర్థిక భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ , వైస్ చైర్మన్, సోయాబ్ హుస్సేన్ కౌన్సిలర్లు, రాజురా సత్యం నిమ్మల రమేష్ బొప్పారం సత్యవతి తోడసం ఇందిరా గుమ్ముల అశోక్ సాజిదా బేగం జమాల్ కురిసి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ పిఎసిఎస్ చైర్మన్ సత్యం రెడ్డి మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఎంపీడీవో రాథోడ్ రాధా తహసిల్దార్ సుజాత రెడ్డి ఖానాపూర్ మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగిలి శంకర్ గొర్రె గంగాధర్ తో పాటు నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ జన్నారపు శంకర్ మండలంలోని పలువురు సర్పంచులు ప్రజాప్రతినిధులు, అధికారులు, బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ ఆస్తుల పెరుగుదలపై ప్రజలకు నిజాలు చెప్పాలి

రూ.5 కోట్ల నుంచి రూ.125 కోట్లకు ఎలా పెరిగాయి?

తెలంగాణ యువతకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మాజీ ఐటీ మంత్రిపై ఉంది

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

మంచిర్యాల, 17,నవంబర్ (ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చిన గత పాలకులు, ముఖ్యంగా మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, తమ పాలనలో సాధించిన అభివృద్ధితో పాటు వ్యక్తిగత ఆస్తుల పెరుగుదలపై కూడా ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ డిమాండ్ చేశారు. గతంలో ఎన్నికల అఫిడవిట్లలో సుమారు రూ.5 కోట్లుగా పేర్కొన్న ఆస్తులు ప్రస్తుతం రూ.125 కోట్ల స్థాయికి ఎలా చేరుకున్నాయో వివరించాలని ప్రశ్నించారు. ఈ పెరుగుదలకు సంబంధించిన ఆదాయ వనరులు, వ్యాపార లావాదేవీలు, కుటుంబ కంపెనీల ఆదాయాలు, లాభాల వివరాలను ఆధారాలతో వెల్లడించాలని కోరారు. ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో తెలంగాణ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంపై దృష్టి పెట్టాల్సిన బాధ్యత కేటీఆర్‌పై ఉందన్నారు. కుటుంబానికి సంబంధించిన కంపెనీల వ్యాపార కార్యకలాపాలు, టర్నోవర్, ఆస్తుల పెరుగుదలపై వస్తున్న ప్రశ్నలకు పారదర్శకంగా సమాధానం చెప్పాలని సూచించారు. సోషల్ మీడియా ప్రచారం, రీల్స్, బ్రాండింగ్‌కే యువత పరిమితం కాకుండా నాణ్యమైన ఉద్యోగాలు, పరిశ్రమల్లో అవకాశాలు, ఆర్థిక స్వావలంబన సాధించేలా రాజకీయ నాయకత్వం కృషి చేయాలని అన్నారు. తెలంగాణ యువత సోషల్ మీడియా వారియర్లుగా మాత్రమే మిగిలిపోవాలా? లేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో అభివృద్ధి చెందాలా? అని ప్రశ్నించారు. గత పదేళ్ల పాలనలో ఎలాంటి అక్రమాలు, అవినీతి, భూకబ్జాలు, బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడలేదని భావిస్తే, తన ఆస్తుల పెరుగుదల వెనుక ఉన్న ఆదాయ వనరులను ప్రజల ముందు ఉంచాలని సవాల్ విసిరారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రశ్నించే హక్కు ఉందని, ప్రజాప్రతినిధులు తమ ఆస్తులు, వ్యాపారాలు, ఆదాయాల విషయంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలని ఎంపీ గడ్డం



వంశీకృష్ణ స్పష్టం చేశారు. తెలంగాణ యువతకు వాస్తవాలు తెలుసుకునే హక్కు ఉందని, ప్రజల తరఫున అడుగుతున్న ప్రశ్నలకు మాటలతో కాకుండా ఆధారాలతో సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేటీఆర్‌పై ఉందన్నారు

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి





మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హనన్

మంచిర్యాల, 17, నవంబర్ (ప్రజాజ్యోతి):రోడ్లపై ఆటోలు నడిపే ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హనన్ సూచించారు. మంచిర్యాల పట్టణంలోని ఎన్ కన్వెన్షన్ హాల్‌లో మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హనన్ అధ్యక్షతన ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ హనన్ మాట్లాడుతూ,ఆటో డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు.ఆటోలను ఇష్టారాజ్యంగా రోడ్లపై నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని, ట్రాఫిక్ పోలీసులు సూచించిన ప్రదేశాల్లోనే ఆటోలను నిలిపి ఉంచాలని సూచించారు. ప్రతి ఆటో డ్రైవర్ వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలతో పాటు చెల్లుబాటయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఎంవీఐ మంచిర్యాల సూర్యతేజ,మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సత్యనారాయణ, సేఫ్ జర్నీ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ చిల్వేరు శ్రీనివాస్, మంచిర్యాల ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

మంచిర్యాల షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి

సైబర్ నేరాలు, గుడ్ టచ్... బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన

మంచిర్యాల, 17, నవంబర్ (ప్రజాజ్యోతి):మహిళలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మంచిర్యాల షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి సూచించారు. మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో మంచిర్యాల షీ టీమ్ ఆధ్వర్యంలో ఆల్ఫోర్స్ హై స్కూల్, మంచిర్యాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల భద్రత, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ తదితర ముఖ్యమైన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉషారాణి మాట్లాడుతూ, మహిళలు, బాలికలు ఎదుర్కొనే సమస్యలు, వేధింపుల విషయంలో భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ మధ్య ఉన్న తేడాలను



చిన్నారులకు వివరించారు. ఎవరైనా అసౌకర్యంగా ప్రవర్తించినా లేదా ఇబ్బందులకు గురిచేసినా వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. మహిళలు, చిన్నారుల రక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అవసరమైన సమయంలో షీ టీమ్‌లను సంప్రదించి పోలీసుల సహాయం పొందాలని ఎస్ఐ ఉషారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్



మంచిర్యాల, 17, నవంబర్ (ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో భూ పరిపాలనకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష సమావేశంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విజిలెన్స్ కేసులు, భూదాన్ భూములకు సంబంధించిన నివేదికలు, భూముల రీసర్వే పురోగతి, హైకోర్టు కేసులు, భూ భారతి పెండింగ్ దరఖాస్తులు (పాతవి, కొత్తవి), భూసేకరణ, జి.ఓ. నెం.59, 76, 118, యూ ఎల్ సి భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులపై జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించి ప్రతి అంశానికి సంబంధించిన తాజా వివరాలు, పెండింగ్ కేసుల స్థితిగతులు, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. యు ఎల్ సి భూములు, జి.ఓ. 59, 76, 118 క్రింద పెండింగ్‌లో ఉన్న క్రమబద్ధీకరణ దరఖాస్తుల స్థితిగతులను సమీక్షించి సంబంధిత దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని తెలిపారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా పాత, కొత్త పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయిలో విచారణ చేసి, రికార్డులను అనుసరించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. విజిలెన్స్, ఇంటెలిజెన్స్ విభాగాలకు సంబంధించిన కేసుల పురోగతి వేగవంతం చేయాలని, భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, రికార్డులను సక్రమంగా నిర్వహించి, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ, భూభారతి పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా అధికారుల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని, జి.ఓ. నం. 59, 76, 118 క్రింద ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణపై ప్రభుత్వం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, కేసుల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, సంబంధిత రికార్డులు, నివేదికలను ఎప్పటికప్పుడు నవీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతీరాం, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 509 మందికి కొత్త పింఛన్లు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

– మంత్రి వివేక్ వెంకటస్వామి

జైపూర్ నవంబర్ 17 ప్రజా జ్యోతి నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం జైపూర్ మండలంలోని పి.ఎల్.ఎన్.ఆర్. గార్డెన్స్‌లో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ పత్రాలు అందజేశారు. మండలంలో కొత్తగా 509 మందికి పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, జైపూర్ పవర్ ప్లాంట్‌లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు



అర్హులందరికీ అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,తహసీల్దార్ వనజారెడ్డి,ఎంపీడీవో శ్రీపతి బాపురావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చల్లా విశ్వంబర్ రెడ్డి, జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి,ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో అగ్నిప్రమాదం.. బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేలా కృషి చేస్తా..

మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు

మంచిర్యాల, 17,నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ ఇంట్లో ఆకస్మికంగా సోమవారం అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఇంట్లోని వస్తువులన్నీ కాలిపోవడంతో బాధిత కుటుంబానికి తీవ్ర ఆస్తి నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు మంగళవారం సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి జరిగిన నష్టాన్ని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం తరఫున అందాల్సిన నష్టపరిహారం మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబం అధైర్యపడవద్దని, అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో



మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, స్థానిక కార్పొరేటర్ నల్ల శంకర్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గజ్జల హేమలత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

వచ్చే ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం

పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్







మంచిర్యాల, 17, నవంబర్ (ప్రజాజ్యోతి): మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. మంచిర్యాల పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆయన అధ్యక్షతన జిల్లా పదాధికారుల సమావేశంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ, కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడంతో పాటు ప్రతి పదాధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను నేరుగా కలిసి ప్రభుత్వ విజయాలను వివరించాలని అన్నారు ఈ సందర్భంగా .రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన పార్టీ కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలపై ఉద్యమ కార్యాచరణ తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఇన్‌చార్జి కన్నెబోయిన ఓదెలు, మాజీ ఎమ్మెల్యే అమరాజుల శ్రీదేవి, ఎనగందుల కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, జిల్లా మోర్చాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పొనకల్ రైతు వేదికలో చేయూత పెన్షన్ మంజూరు పత్రాలు పంపిణీ

ముఖ్యఅతిథిగా పాల్గొననున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

జన్నారం,నవంబర్17(ప్రజాజ్యోతి)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా జన్నారం మండల కేంద్రంలోని పొనకల్ రైతు వేదికలో అర్హులైన లబ్ధిదారులకు నేడు చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో ఉమర్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన ఒంటరి మహిళలు వితంతువులు వికలాంగులు చేనేత కార్మికులు గీతా కార్మికులు మరియు ఫైలేరియా బాధితులకు సంబంధించిన అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.కావున అర్హులైన వారు పత్రాల కోసం పొనకల్ రైతు వేదికకు రావాలని కోరారు.

ఆపదలో అండగా నిలిచిన టీఆర్ఎస్ నేతలు

ఒక్క పిలుపుతో స్పందించిన జిల్లా నాయకత్వం

అనారోగ్యంతో బాధపడుతున్న రాహుల్ కుటుంబానికి ఆర్థిక భరోసా



జైపూర్ నవంబర్ 17: ప్రజా జ్యోతి ఆపద ఎప్పుడు వస్తుందో తెలియదు ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచినప్పుడే మానవత్వానికి నిజమైన అర్థం చేకూరుతుంది. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ యువకుడి కుటుంబానికి తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) మంచిర్యాల జిల్లా నాయకులు తమవంతు సహాయం అందించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.జైపూర్ మండలంలోని శెట్టిపల్లి గ్రామానికి చెందిన రాహుల్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న వేముల సాయికుమార్ గౌడ్ జిల్లా నాయకుల దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన నాయకులు, కార్యకర్తలు ఒక్కొక్కరుగా తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ముందుకొచ్చారు. సమష్టిగా సేకరించిన ఆర్థిక సహాయాన్ని ఆసుపత్రికి చేరుకుని రాహుల్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఊదారి చంద్రమోహన్ గౌడ్, జిల్లా జాయింట్ సెక్రటరీ రాచకొండ సురేష్, మహిళా అధ్యక్షురాలు పులసాని హరికరావు, మహిళా జాయింట్ సెక్రటరీ బీరెల్లి సంధ్యారాణి, సుమ తదితరులు పాల్గొని ఆర్థిక సహాయాన్ని అందించారు.ఒక్క ఫోన్ పిలుపుతో స్పందించి, ఎలాంటి భేషజాలకు తావులేకుండా ఆపదలో ఉన్న కుటుంబానికి చేయూతనిచ్చిన జిల్లా నాయకులు, కార్యకర్తలకు వేముల సాయికుమార్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో ఒక కుటుంబానికి అండగా నిలవడం ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు.సాయం చిన్నదైనా ఆపదలో ఉన్నవారికి అది ఇచ్చే ధైర్యం ఎంతో గొప్పదని ఈ ఘటన చాటిచెప్పింది.

నిమోనియా నివారణపై అవగాహన కల్పించాలి

నవజాత శిశువుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్

మంచిర్యాల, 17, నవంబర్ (ప్రజాజ్యోతి): జిల్లాలో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ, నిమోనియా నివారణతో పాటు నవజాత శిశు మరణాల తగ్గింపే లక్ష్యంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలిపారు. మంచిర్యాలలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ అనిల్ కుమార్‌తో కలిసి నిమోనియా నివారణ, నవజాత శిశు సంరక్షణ వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, గ్రామాల్లో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది ద్వారా నిమోనియా నివారణపై అవగాహన కల్పిస్తూ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్లలోపు చిన్నారులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, పోషకాహార లోపం, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు నిమోనియా బారినపడే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. చిన్నారుల్లో దగ్గు, జ్వరం, జలుబు, వేగంగా శ్వాస తీసుకోవడం, ఛాతీ లోపలికి వెళ్లడం, పాలు తాగలేకపోవడం, నీరసం, పెదవులు, నాలుక నీలంగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. నిమోనియా ఊపిరితిత్తులకు సోకే వ్యాధి అని, బ్యాక్టీరియా, వైరస్ వంటి సూక్ష్మజీవుల వల్ల ఊపిరితిత్తుల్లోని గాలి సంచుల్లో ద్రవం లేదా చీము చేరి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఏర్పడతాయని వివరించారు. వ్యాధిని ముందుగానే గుర్తించి సకాలంలో చికిత్స అందించడం ద్వారా ప్రాణాపాయాన్ని నివారించవచ్చన్నారు.



చిన్నారులకు నిర్ణీత సమయంలో టీకాలు వేయించడం, పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించడం, ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే అందించడం, అనంతరం తల్లిపాలతో పాటు పోషకాహారం ఇవ్వడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, చలికాలంలో చిన్నారులకు వెచ్చని దుస్తులు వేయించడం వంటి చర్యలు తీసుకోవాలన్నారు. నిమోనియా లక్షణాలు కనిపించినప్పుడు ఇంటి వద్ద చికిత్సతో సమయం వృథా చేయకుండా వెంటనే సమీప ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలని కోరారు. అదేవిధంగా ఈ నెల 15 నుంచి 21 వరకు నిర్వహిస్తున్న నవజాత శిశు సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా తల్లులకు ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, మాతా శిశు సంరక్షణ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, నర్సింగ్ అధికారులు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. నవజాత శిశువులకు పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించడం, ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, కంగారూ మదర్ కేర్ ద్వారా శిశువుకు తగిన వెచ్చదనం కల్పించడం, నిర్ణీత సమయంలో అన్ని టీకాలు వేయించడం, సురక్షిత నిద్ర, వ్యక్తిగత పరిశుభ్రత, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించడం వంటి అంశాలపై తల్లులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు . నవజాత శిశువుల్లో ప్రమాద సూచనలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆశా, ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. ఈ రెండు కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించి చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు, శిశు మరణాల తగ్గింపునకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, రషీద్, సీహెచ్‌వోలు కాకిరాల వెంకటేశ్వర్లు, నాందేవ్, శ్రీనివాస్, సుమన్, సురేందర్, ఆర్ఎస్ పద్మ, శంకర్, రవి తదితర వైద్యులు, ఆరోగ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు.

సేవలు ఎన్నో.. అవగాహన అంతంతే.

మహాసభ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి– మున్నూరుకాపు సంఘం

ప్రతిభా పురస్కారాలకు డిసెంబర్ 5 వరకు దరఖాస్తులు.

మందమర్రి, నవంబర్ 17(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ,కాచిగూడ ఎన్నో సేవలు అందిస్తోంది. అయితే వాటిపై అవగాహన లేక చాలామంది వినియోగించుకోవడం లేదని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, పట్టణ అధ్యక్షుడు మిట్ట లక్ష్మణ్ పటేల్ అన్నారు. మందమర్రి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సేవల గురించి తెలిసినవారు తెలియనివారికి వివరించాలని, అర్హులందరూ వాటిని ఉపయోగించుకునేలా చూడాలని కోరారు.మంచిర్యాల జిల్లాలో 80 శాతం మార్కులు సాధించిన మున్నూరుకాపు విద్యార్థులు ప్రతిభా పురస్కారాలకు డిసెంబర్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పదో తరగతి నుంచి పీహెచ్‌డీ వరకు, వైద్య, న్యాయ కోర్సుల్లో ప్రతిభ చూపినవారికి నగదు ప్రోత్సాహకం, బంగారు పతకం అందజేసి సత్కరిస్తారని తెలిపారు. విద్యార్థులు ఏ పాఠశాల, కళాశాలలో చదువుతున్నా దరఖాస్తుకు అర్హులేనని చెప్పారు. దరఖాస్తుకు అవసరమైన కుల సంఘం ధ్రువీకరణ పత్రాన్ని మందమర్రిలోనే జారీ చేస్తామన్నారు.కోల్‌బెల్ట్ ప్రాంతంలో ఇంటి వద్దే వివాహాలు జరుపుకొనే నిరుపేద కుటుంబాలకు, తల్లిదండ్రులు లేని వధూవరులకు సంఘం సాయం చేస్తోంది. ట్రస్టు ద్వారా మంగళసూత్రం, మట్టెలు అందిస్తుండగా, స్థానిక సంఘం దుస్తులు



సమకూరుస్తోంది. హైదరాబాద్‌లో బయట రూ.60 వేల నుంచి రూ.70 వేల వరకు ఉండే హాస్టల్ ఫీజు, మహాసభ హాస్టల్‌లో సగానికే లభిస్తుందని తెలిపారు. లైఫ్ కార్డు ఉన్న నిరుపేదలకు ప్రతి బుధ, శుక్రవారాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా పరీక్షలు, చికిత్స అందిస్తారు. మహాసభ ఫంక్షన్ హాల్ రూ.35 వేల నుంచి రూ.45 వేలకే అందుబాటులో ఉంది. వివాహ పరిచయ వేదికలో రూ.1,500 చెల్లించి నమోదు చేసుకుంటే వెబ్‌సైట్ ద్వారా సంబంధాలు చూసుకోవచ్చు. వివరాలకు 92477 38099, 70134 57134, 89785 72223 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.సమావేశంలో సంఘం నాయకులు పార్వతి రాజిరెడ్డి, రాకం సంతోష్, తోట సురేందర్, ఆరె సత్తయ్య , గండ్ల సంజీవ్ , మాసాడి శ్రీరాములు, బట్టు రాజ్‌కుమార్, క్రాంతి కిరణ్, బొబ్బిలి సతీష్, సోద లింగస్వామి, సాలిని శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

స్థానిక ఉత్పత్తిదారులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించాలి

సీఎఫ్‌సీ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి..

ఐటీడీఏ పీఓ మంద మకరందు

ఆసిఫాబాద్ , నవంబర్ 17 ప్రజా జ్యోతి స్థానిక ఉత్పత్తిదారులకు మరిన్ని ఉపాధి, మార్కెటింగ్ అవకాశాలు కల్పించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు అధికారులకు సూచించారు. మంగళవారం సాయంత్రం వాంకిడి మండలంలోని కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్‌సీ)ను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు యంత్రాలు, వాటి పనితీరు, ప్రస్తుతం అందిస్తున్న సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.సీఎఫ్‌సీ ద్వారా స్థానిక వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్నవారు, చిన్నతరహా ఉత్పత్తిదారులకు అందుతున్న ప్రయోజనాలను పరిశీలించారు. కేంద్రంలోని యంత్రాలు, ఇతర సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానికంగా తయారవుతున్న ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని, గిరిజన యువతతో పాటు స్థానిక



ప్రజలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించాలని అన్నారు. ఉత్పత్తిదారులకు అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తూ కేంద్రం కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అవసరమైన మార్పులు, సంస్కరణలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఈఈ తానాజీ, ఏపీవో జనరల్ వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

గడువులోగా ధ్రువపత్రాలు జారీ చేయాలి

మీసేవ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

ఆసిఫాబాద్, నవంబర్ 17 ప్రజా జ్యోతి విద్యార్థులు, ప్రజలు వివిధ ధ్రువపత్రాల కోసం మీసేవ కేంద్రాల ద్వారా చేసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. మంగళవారం వాంకిడి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తుల పరిష్కారంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.నివాస, ఆదాయ, కుల, కుటుంబ సభ్యుల ధ్రువపత్రాలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులకు సంబంధించిన వివరాలు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి గడువులోగా ధ్రువపత్రాలు అందించాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది



సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని ఆధార్ కేంద్రాన్ని సందర్శించి అక్కడి పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గణితంపై పట్టు సాధించేలా బోధించాలి

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి..

కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్, నవంబర్ 17 ప్రజా జ్యోతి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు గణితంలో నైపుణ్యం సాధించేలా ఉపాధ్యాయులు బోధన చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత సూచించారు. మంగళవారం వాంకిడి మండలం అర్జుగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎస్ఎల్ఎన్ పోటీలో భాగంగా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల పఠనా సామర్థ్యాలను, అభ్యసనా స్థాయిలను పరిశీలించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించాలని, కూడికలు, తీసివేతలతో పాటు గణితంలోని అన్ని అంశాలపై పట్టు సాధించేలా శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. చదవడం, రాయడం, గణిత సామర్థ్యాలను మెరుగుపరిచేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, వారి ప్రగతిని ఎప్పటికప్పుడు



సమీక్షించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులందరూ వందశాతం పాఠశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కుల సాధనకు సమరశంఖం

28న ఆసిఫాబాద్‌లో ఆదివాసీల భారీ ర్యాలీ, బహిరంగ సభ



ఆసిఫాబాద్ నవంబర్ 17 ప్రజా జ్యోతి ఆదివాసీల భూమి, పోడు భూముల హక్కుల పరిరక్షణతో పాటు రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన కోసం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టి.ఏ.జి.ఎస్.) సమరానికి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా నవంబర్ 27, 28 తేదీల్లో నాలుగో రాష్ట్ర మహాసభలను నిర్వహించనున్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మహాసభల ప్రచార గోడప్రతులను ఐటీడీఏ పీవో మంద మకరంద, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎంపీ మీడియం బాబూరావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆవిష్కరించారు. నవంబర్ 27న సాంస్కృతిక కార్యక్రమాలతో మహాసభలు ప్రారంభం కానుండగా, 28న ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివాసీల భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నారు. భూమి, అటవీ హక్కులు, పీసా చట్టం అమలు, నిరుద్యోగం, విద్య, వైద్యం, ఉపాధి, గిరిజన ప్రాంతాల అభివృద్ధి తదితర సమస్యలపై మహాసభల్లో చర్చించనున్నారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, భాష పరిరక్షణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయనున్నారు.ఈ కార్యక్రమంలో టి.ఏ.జి.ఎస్. జిల్లా కార్యదర్శి కోరేంగ మాల శ్రీ, ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాస్, ముంజం ఆనంద్ కుమార్, దుర్గం దినకర్, గొడిసెల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌లో మల్టీ మార్కెట్ సెంటర్ ఏర్పాటుకు కసరత్తు

ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన ఐటీడీఏ పీఓ మంద మకరందు



ఆసిఫాబాద్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ పట్టణంలో మల్టీ మార్కెట్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఈ మేరకు ప్రతిపాదిత స్థలాన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మార్కెట్ ఏర్పాటుకు స్థలం అనుకూలత, రవాణా సౌకర్యాలు, తాగునీరు, విద్యుత్ వసతి తదితర అంశాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ ఏర్పాటుకు అవసరమైన స్థల విస్తీర్ణం, మౌలిక సదుపాయాలు, సాంకేతిక అంశాలపై సమీక్షించారు.మల్టీ మార్కెట్ సెంటర్ అందుబాటులోకి వస్తే స్థానిక వ్యాపారులు, రైతులు, గ్రామీణ ప్రాంతాల ఉత్పత్తిదారులకు తమ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మెరుగైన అవకాశాలు లభించనున్నాయి. తద్వారా స్థానిక వాణిజ్య కార్యకలాపాలు ఊపందుకోవడంతో పాటు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన సర్వే నివేదికలు, సాంకేతిక అంచనాలను త్వరగా సిద్ధం చేయాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులను పీఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈటీడబ్ల్యూ తనాజీ, ఏపీఓ (పీవీటీజీ) ఆత్రం భాస్కర్, తహసీల్దార్ రియాజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి బీసీ, ఓబీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

బీసీ, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్‌కు వినతి





మంచిర్యాల, 17, నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి కాలరీస్ బీసీ, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం సాయంత్రం ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పలు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. బీసీ, ఓబీసీ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యకలాపాల నిర్వహణకు అవసరమైన క్వార్టర్‌ను కేటాయించాలని కోరారు. అలాగే ఆర్జీ-1 ఏరియాలో చాలాకాలంగా ఖాళీగా ఉన్న సర్వేస్ జనరల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని, ఏరియాలోని అన్ని టైమ్ రేటెడ్ ఖాళీ పోస్టులను గుర్తించి ఆర్ఓఆర్ నిబంధనల ప్రకారం బీసీ, ఓబీసీ ఉద్యోగులకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై జీఎం లలిత్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు. అసోసియేషన్‌కు అవసరమైన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని జీఎం హామీ ఇచ్చినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో జీఎం కార్యాలయ ఎస్ఓటు జీఎం చంద్రశేఖర్, ఏజీఎం (ఐఈడీ) ఆంజనేయులు, డీజీఎం (ఈఅండ్ఎం) పైడిశ్వర్, గ్రూప్-2 ఇంజనీర్ మల్లేశం, రాజన్న, ఐఈడీ శ్రీధర్, రమేష్, బీసీ లైజనింగ్ అధికారి పెరుమాళ్ల శ్రీనివాస్, ఏరియా సెక్యూరిటీ అధికారి మురళీమోహన్, బీసీ, ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ పెంచాల తిరుపతి, కార్యదర్శి బత్తుల పోషం పాల్గొన్నారు. అలాగే వివిధ గనులు, విభాగాలకు చెందిన పిట్ కార్యదర్శులు బాలయ్య (1 ఇంక్లైన్), సాయికుమార్ (2 ఇంక్లైన్), ప్రసాద్ (2ఏ), జనగామ శ్రీనివాస్ (ఓసీపీ-5), వినయ్, మురళి (11 ఇంక్లైన్), రాంబాబు (జీఎం కార్యాలయం), అడపా కుమారస్వామి (ఏరియా ఆసుపత్రి), బాబు రావు, విమల, మాలతి, పుట్ట రమేష్, ఓవర్‌మెన్లు పులి రవి, రవి రాజు, వంశీకృష్ణ, మిర్యాల కిట్టు, రావుల శ్రీను, నెల్లి సతీష్, రసమల్ల రాజేష్, పిడుగు కుమారస్వామి, సంగని సాంబయ్యతో పాటు వివిధ విభాగాలకు చెందిన పలువురు బీసీ, ఓబీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

పీవీటీజీ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు





2,128 కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం పూర్తి..

మరో 970 ఇళ్లకు ప్రతిపాదనలు

జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ నవంబర్ 17 ప్రజా జ్యోతి జిల్లాలోని ఆదిమ తెగలైన కొలాం, తోటి (పీవీటీజీ) గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో పీవీటీజీ తెగల పటేళ్లు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐటీడీఏ ఉట్నూర్ పీఓ మంద మకరందు, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, ఆర్డీఓ లోకేశ్వర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్‌మన్, ప్రధానమంత్రి జుగా పథకాల ద్వారా పీవీటీజీ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గత ఏడాది 2,128 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయగా, ఈ ఏడాది మరో 970 పీవీటీజీ కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు.గ్రామాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్, సెల్‌ఫోన్ సిగ్నల్ సౌకర్యాలు కల్పించడంతో పాటు అంగన్‌వాడీ భవనాలు, పాఠశాలలు, వసతి గృహాలు, బహుళ ప్రయోజన కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. మొబైల్ వైద్య వాహనాల ద్వారా రక్తపోటు, మధుమేహం, దంత, కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందిస్తామని తెలిపారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ నెల 19 నుంచి ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి దరఖాస్తులు స్వీకరిస్తామని, కుటుంబ పెద్ద మరణిస్తే రూ.5 లక్షల బీమా వర్తిస్తుందని వివరించారు. ఆదివాసీ సంఘాల ప్రతినిధులు గ్రామాల్లో పథకాలపై అవగాహన కల్పించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, ఏపీఓ కోలం భాస్కర్, వివిధ ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్‌పై నగర బహిష్కరణ వేట



రామకృష్ణాపూర్,నవంబర్ 17 (ప్రజా జ్యోతి):ప్రజాశాంతి, భద్రతకు విఘాతం కలిగిస్తూ వరుస నేరాలకు పాల్పడుతున్న బొల్లం అంజనేయులు అలియాస్ అంజిపై పోలీసులు నగర బహిష్కరణ నోటీసులు జారీ చేశారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రామకృష్ణాపూర్ ఎస్సై శ్రీధర్ మంగళవారం నోటీసులు అందజేశారు. అంజనేయులుపై గతంలో హత్య, హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. అతనిపై రౌడీషీట్ తెరిచి నిఘా ఉంచినప్పటికీ ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈ చర్యలు చేపట్టారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి నుంచి ఆరు నెలల పాటు బహిష్కరించేందుకు ప్రతిపాదిస్తూ నోటీసులు జారీ చేసినట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు.

శ్రీరాంపూర్ సింగరేణి పాఠశాలలో మరోసారి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

పదో తరగతి విద్యార్థులకు జీఎం ఎడ్యుకేషన్ రాజేంద్రప్రసాద్ పిలుపు





మంచిర్యా, 17, నవంబర్ (ప్రజాజ్యోతి): గత విద్యా సంవత్సరంలో సింగరేణి వ్యాప్తంగా శ్రీరాంపూర్ సింగరేణి పాఠశాల ఒక్కటే పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమని, ఈ విద్యాసంవత్సరం కూడా అదే ఫలితాన్ని పునరావృతం చేసి సింగరేణిలోనే నంబర్ వన్‌గా నిలవాలని జీఎం ఎడ్యుకేషన్ జి. రాజేంద్రప్రసాద్ విద్యార్థులకు సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మంగళవారం శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి పాఠశాలను ఆయన సందర్శించారు. ప్రాథమిక పాఠశాలతో పాటు ఉన్నత పాఠశాలలోని తరగతి గదులు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ప్రయోగశాలలు, ఆటస్థలాన్ని పరిశీలించారు. వివిధ తరగతుల విద్యార్థులతో మాట్లాడి విద్యాబోధన, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ నామమాత్రపు ఫీజులతోనే ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య సింగరేణి పాఠశాలలో లభిస్తోందని తెలిపారు. అనంతరం పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన జీఎం, పరీక్షలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారిని తిరిగి పాఠశాలకు రప్పించి చదువుపై ఆసక్తి పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. సింగరేణి సంస్థ కల్పిస్తున్న విద్యా సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు అభ్యసించేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె. క్రాంతికుమార్, ప్రిన్సిపాల్ బి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మూడు గనులు ఫైవ్‌స్టార్ రేటింగ్ సాధించి హ్యాట్రిక్ నమోదు

శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్

శ్రీరాంపూర్ ఏరియాకు మరోసారి జాతీయస్థాయి గుర్తింపు..

ఫైవ్‌స్టార్ రేటింగ్ కోసం మూడు గనుల ఎంపిక

దేశవ్యాప్తంగా టాప్ 10 శాతం గనుల్లో ఆర్కే-5, ఆర్కే న్యూటెక్, ఎస్ఆర్‌పీ-1కు చోటు

ఆర్కే-5 గనిలో ఫైవ్‌స్టార్ రేటింగ్ కమిటీ తనిఖీలు

గతంలో 99 శాతం మార్కులతో ఆర్కే న్యూటెక్‌కు జాతీయస్థాయిలో ప్రథమ స్థానం





మంచిర్యాల, 17, నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా మరోసారి జాతీయస్థాయిలో సత్తాచాటేందుకు సిద్ధమైంది. దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గనుల్లో టాప్ 10 శాతం పనితీరు కనబరిచి షార్ట్‌లిస్ట్ అయిన గనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన ఆర్కే-5, ఆర్కే న్యూటెక్, ఎస్ఆర్‌పీ-1 గనులు ఎంపిక కావడం గర్వకారణమని ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. ఏరియా లోని ఆర్కే-5 గనిలో ఫైవ్‌స్టార్ రేటింగ్ ఎవాల్యుయేషన్ అండ్ ఇన్‌స్పెక్షన్ కమిటీ మంగళవారం తనిఖీలను నిర్వహించారు .కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా దేశవ్యాప్తంగా అత్యుత్తమ పనితీరు కనబరిచిన బొగ్గు గనులకు ఫైవ్‌స్టార్ రేటింగ్ అందించేందుకు మూల్యాంకనం నిర్వహిస్తారు. ఉత్పత్తి సామర్థ్యం, కార్మికుల భద్రత, పర్యావరణ పరిరక్షణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ఉద్యోగుల సంక్షేమం తదితర అంశాలను పరిశీలిస్తారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే న్యూటెక్ గని 99 శాతం మార్కులతో జాతీయస్థాయిలో మొదటి స్థానాన్ని సాధించగా, ఆర్కే-6 గని మూడో స్థానాన్ని దక్కించుకుంది. ఈ నేపథ్యంలో 2025-26 సంవత్సరానికి కూడా ఫైవ్‌స్టార్ రేటింగ్‌లో సత్తాచాటి హ్యాట్రిక్ సాధించాలనే లక్ష్యంతో ఏరియా యాజమాన్యం ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం ఆర్కే-5 గనిలో తనిఖీలు చేపట్టిన కమిటీకి జీఎం మునిగంటి శ్రీనివాస్ సమక్షంలో బతుకమ్మ, ఒగ్గుడోలు నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మహాదేవుని ప్రతిమ వద్ద, గని మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గని కాన్ఫరెన్స్ హాలులో అధికారులు సమర్పించిన ఉత్పత్తి, భద్రత, ప్రమాదాల నివారణ, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నివేదికలను కమిటీ పరిశీలించింది. గని మేనేజర్ సుధీర్ కుమార్ ఝా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం భూగర్భ గనిలో మ్యాన్‌రైడింగ్‌తో పాటు ట్రైనింగ్ గ్యాలరీలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఫైవ్‌స్టార్ రేటింగ్ తనిఖీలకు ఎంపికైన ఆర్కే-5 గని యాజమాన్యాన్ని అభినందించారు శ్రీరాంపూర్ ఏరియా ఈసారి కూడా ఫైవ్‌స్టార్ రేటింగ్ సాధించి హ్యాట్రిక్ నమోదు చేయాలని ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా టాప్ 10 శాతం పనితీరు కనబరిచిన గనుల్లో ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని, భద్రత, ఉత్పత్తి, సాంకేతిక పరిజ్ఞానం తదితర రంగాల్లో నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడమే ఈ మూల్యాంకన ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, గత రెండేళ్లుగా శ్రీరాంపూర్ ఏరియా గనులు జాతీయస్థాయిలో ఫైవ్‌స్టార్ రేటింగ్‌లు సాధిస్తూ ముందుకు సాగుతున్నాయని అన్నారు. ఈసారి ఎంపికైన ఆర్కే-5, ఆర్కే న్యూటెక్, ఎస్ఆర్‌పీ-1 మూడు గనులు కూడా ఫైవ్‌స్టార్ రేటింగ్ సాధించాలని ఆకాంక్షించారు. కమిటీ ఏడు అంశాలకు సంబంధించి గని యాజమాన్యం సమర్పించిన నివేదికలను క్షేత్రస్థాయిలో పరిశీలించిందని, తదుపరి పరిశీలన అనంతరం రేటింగ్ ప్రకటిస్తారని వివరించారు.ఈ తనిఖీల్లో కమిటీ సభ్యులు బీఎన్ పండిట్ (ఓఎస్డీ, రీజినల్ హెడ్, సీసీఓ, ధన్‌బాద్), పి. మోహన్ రావు (జీఎం, మైన్స్, టీజీజెన్‌కో), పి. శ్రీధర్, ఏ. కృష్ణమోహన్ రావు (ఓఎస్డీ, సీసీఓ, కొత్తగూడెం రీజియన్), కె. రఘు కుమార్ (జీఎం, సేఫ్టీ, బెల్లంపల్లి రీజియన్) పాల్గొన్నారు. అలాగే గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి బాజీ సైదా, ఎస్ఓటూ జీఎం కృష్ణప్రసాద్, ఏజెంట్ ఎన్. శ్రీధర్, ఐకే ఓసీ పీఓ ఏ.వి. రెడ్డి, ఎస్ఆర్‌పీ గ్రూప్ ఏజెంట్ రవికుమార్, ఏరియా ఇంజనీర్ రామకృష్ణ, సేఫ్టీ ఆఫీసర్ సత్యనారాయణ, సెక్యూరిటీ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, క్వాలిటీ ఇన్‌చార్జి శ్రీధర్ రావు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సమాచార హక్కు వికాస సమితి సభ్యులకు అవగాహన సదస్సు

నాలుగు జిల్లాల సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలి

సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపకులు డాక్టర్ ఎర్ర మాధవ కృష్ణారెడ్డి

మంచిర్యాల, 17,నవంబర్ (ప్రజాజ్యోతి): సమాచార హక్కు చట్టం--2005పై సభ్యులకు సంపూర్ణ అవగాహన కల్పించడంతో పాటు, చట్టాన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి సమర్థవంతంగా వినియోగించుకునే విధానాలపై మార్గదర్శనం చేసేందుకు ఈ నెల 19వ తేదీన మంచిర్యాల పట్టణంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపకులు డాక్టర్ ఎర్ర మాధవ కృష్ణారెడ్డి తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని సున్నంబట్టి ఏరియా, 100 ఫీట్ల రోడ్డులో గల లైన్స్ భవన్‌లో మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ సదస్సు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తాను ముఖ్య అతిథిగా హాజరై సభ్యులకు పలు అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. మాచార హక్కు చట్టం--2005లోని ముఖ్యమైన సెక్షన్లు, చట్టం ద్వారా ప్రజలకు కలిగే హక్కులు, ప్రయోజనాలు, ప్రభుత్వ కార్యాలయాల నుంచి సమాచారాన్ని పొందే విధానం, ఆర్టీఐ దరఖాస్తు రాసే పద్ధతి, దరఖాస్తు సమర్పణ, మొదటి అప్పీల్, రెండవ అప్పీల్ ప్రక్రియలపై సమగ్రంగా వివరించనున్నట్లు వెల్లడించారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి సమాచార హక్కు చట్టాన్ని ఎలా వినియోగించుకోవాలి, ప్రభుత్వ అధికారులను బాధ్యతాయుతంగా ప్రశ్నించే విధానం తదితర అంశాలపై సభ్యులకు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు చెందిన సమాచార హక్కు వికాస సమితి సభ్యులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని డాక్టర్ ఎర్ర మాధవ కృష్ణారెడ్డి సూచించారు. సభ్యులు తెల్ల చొక్కా నీలం రంగు ప్యాంటు లేదా నీలం రంగు జీన్స్ ధరించి రావాలని, విధిగా ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు వెంట తీసుకురావాలని కోరారు. సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహన పెంపొందించుకొని సమితి కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఈ సదస్సు ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. నాలుగు జిల్లాల సభ్యులందరూ వ్యక్తిగత బాధ్యతగా భావించి సదస్సుకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ ఎర్ర మాధవ కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరిన ముధోల్ నియోజకవర్గ సర్పంచులు ఎంపీటీసీలు

కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన 11 మంది సర్పంచులు,


నలుగురు ఉపసర్పంచులు, పదుల సంఖ్యలో పలు పార్టీల నాయకులు

బాసర నవంబర్ 17 (ప్రజా జ్యోతి) ముధోల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ బలం చేకూరింది. వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో, పార్టీ సీనియర్ నాయకురాలు రమాదేవి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని భరోసా ఇచ్చారు. ముధోల్ నియోజకవర్గం లోని తానూర్, కుభీర్ మండలాలకు చెందిన 11 మంది సర్పంచులు, నలుగురు ఉపసర్పంచులు, ఇద్దరు మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పలువురు ముఖ్య నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. సర్పంచుల్లో ఎనిమిది మంది బీజేపీ నుంచి, ఒకరు కాంగ్రెస్ నుంచి, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొందిన వారు ఉన్నారు. ఉపసర్పంచులంతా బీజేపీకి చెందిన వారే. మాజీ ప్రజాప్రతినిధుల్లో గతంలో కాంగ్రెస్‌లో పనిచేసిన నాయకులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ముధోల్ నియోజకవర్గంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ బిజెపి ఎమ్మెల్యే, ఎంపీ ఉన్నప్పటికీ అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని విమర్శించారు. కనీసం ఒక్క అభివృద్ధి పనికి కూడా పునాది వేసిన దాఖలాలు లేవని, కేవలం ప్రారంభోత్సవాలకే పరిమితమయ్యారని



అన్నారు. లోకేశ్వరం, తానురూ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర ఆందోళన, అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు.బాసర ట్రిపుల్ ఐటీలో నీటి సరఫరా, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం వంటి కనీస సదుపాయాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, కేసీఆర్ హయాంలో సంస్థ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని రమాదేవి విమర్శించారు. ముధోల్ నియోజకవర్గ అభివృద్ధికి కేసీఆర్ హయాంలోనే ప్రాధాన్యత లభించిందని, ప్రస్తుత కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని రమాదేవి అన్నారు. తాజా చేరికలతో నియోజకవర్గంలో బీఆర్ఎస్ మరింత బలోపేతమైందని ఆమె పేర్కొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలి





దరఖాస్తుల నమోదులో తప్పులకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 17 ,(ప్రజాజ్యోతి)ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా క్షేత్రస్థాయి అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా దరఖాస్తుల నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి సంబంధిత క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పథకం అమలు, దరఖాస్తుల నమోదు విధానంపై సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. బీమా దరఖాస్తులను పూర్తి వివరాలతో, అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని



సూచించారు. కుటుంబ సభ్యుల పేర్లు, నామినీ వివరాలు, నామినీ వాటా, ఆధార్, రేషన్ కార్డు వివరాలు తదితర సమాచారాన్ని తప్పులు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలన్నారు. దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వహించరాదని, ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా ధ్రువీకరించుకోవాలని ఆదేశించారు.పథకానికి సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి సీపీఓ గంగారెడ్డి, ఈడీఎం నదీం, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిలాబాద్ జిల్లా బిజెవైఎం నూతన కమిటీ నియామకాలు



సోనాల, నవంబర్ 17 (ప్రజాజ్యోతి):భారతీయ జనతా యువమోర్చా బిజెవైఎం ఆదిలాబాద్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది సోనాల మండలంలోని సూర్యనగర్ గ్రామానికి చెందిన మనాల శేఖర్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా , సోనాల గ్రామానికి చెందిన చౌహాన్ రంజిత్ సింగ్ జిల్లా ఉపాధ్యక్షులుగా, గుర్రాల తండా గ్రామానికి చెందిన సోలంకి శ్రీకాంత్ సోషల్ మీడియా కో కన్వీనర్ గా, సోనాల మండల బిజెవైఎం అధ్యక్షులు గా గుర్రాల తండా గ్రామానికి చెందిన సురేందర్ నియమితులయ్యారు. ఆదిలాబాద్ జిల్లా కార్యాలయం లో ఎంపీ గోడం నగేష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు కాళ్ళ సాయి క్రిష్ణ నియామకపత్రాలు అందజేశారు. జిల్లాలోని పలువురు యువ నాయకులకు వివిధ హోదాల్లో బాధ్యతలు అప్పగించారు.

జిల్లా ఎస్పీ నీతిక పంత్ ఆకస్మిక తనిఖీ లో భాగంగా కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ లో వివిధ రికార్డులు,పెండింగ్ కేసుల వివరాల పరిశీలన

నేరాల కట్టడిపై నిరంతరం నిఘా పెట్టి ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలే లక్ష్యం గా విధులు నిర్వహణ జిల్లా ఎస్పీ నితికా పంత్

గంజాయిసాగు,రవాణా, విక్రయం,వినియోగంపై ఉక్కు పాదం మోపాలని పోలీసులకు ఆదేశాలు:

డ్రంక్ అండ్ డ్రైవ్,ఓపెన్ డ్రింకింగ్,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించ బోమని స్పష్టం చేసిన డిస్టిక్ సుప్రిండెంట్ ఆఫ్ పోలీస్ నీతిక పంత్:





నవంబర్17,సిర్పూర్- (టి) నియోజకవర్గ ప్రతినిధి,ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్, మంగళవారం ఆకస్మిక తనిఖీలు భాగంగా కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు స్టేషన్‌లోని వివిధ రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఏర్పాటు చేయాలని, గంజాయి సాగు, రవాణా, విక్రయం, వినియోగంపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, మట్కా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని స్పష్టం చేశారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు, నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నేరస్తులకు చట్టప్రకారం శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికగా విని, వారికి సత్వర న్యాయం అందించాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.నేరస్తుల పట్ల కఠినంగా.. బాధితుల పట్ల సౌమ్యంగా.. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, మెరుగైన పోలీస్ సేవలే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.

ఉద్యోగం ఒకరికి ..భరోసా మొత్తం కుటుంబానికి

సింగరేణి కార్మికులకు ఉద్యోగ భద్రత జనరల్ అసిస్టెంట్లుగా 1,135 మంది క్రమబద్ధీకరణ

రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో వేగవంతమైన ప్రమోషన్లు.. భట్టి విక్రమార్క పర్యవేక్షణలో ప్రక్రియ

కారుణ్య నియామకాల నుంచి జనరల్ అసిస్టెంట్ల వరకు.. మారుతున్న కార్మిక కుటుంబాల జీవన ప్రమాణాలు

మంచిర్యాల, 17, నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి బొగ్గు గనుల్లో పనిచేస్తున్న జనరల్ అసిస్టెంట్ ట్రైనీలకు యాజమాన్యం శుభవార్త అందించింది. జనరల్ అసిస్టెంట్ ట్రైనీలను జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో కంపెనీ వ్యాప్తంగా సుమారు 1,135 మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. సెప్టెంబర్ 1, 2026 నుంచి ఈ ఉత్తర్వులు అమల్లోకి రానున్నాయి. ఈ నిర్ణయంతో దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఉద్యోగుల్లో నూతనోత్సాహం నెలకొంది. ఉద్యోగ భద్రతతో పాటు మెరుగైన వేతనాలు, అలవెన్సులు, ఇతర ప్రత్యేక సదుపాయాలు అందనున్నాయి. ఒకప్పుడు బదిలీ పిల్లర్లుగా, జనరల్ మజ్దూర్లుగా విధులు నిర్వహించిన కార్మికుల ఉద్యోగ ప్రస్థానంలో జనరల్ అసిస్టెంట్ హోదా మరో కీలక పరిణామంగా నిలుస్తోంది.

కాంగ్రెస్ ప్రభుత్వంలో వేగవంతమైన క్రమబద్ధీకరణలు

2023లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ నియామకాలు, క్రమబద్ధీకరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఉద్యోగులు పేర్కొంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనలతో ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో జనరల్ అసిస్టెంట్ల క్రమబద్ధీకరణ, ప్రమోషన్ల ప్రక్రియకు వేగం పెరిగిందని అభ్యర్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో దీర్ఘకాలం నిరీక్షించాల్సిన పరిస్థితులు ఉండేవని, ప్రస్తుతం అర్హతలు సాధించిన వారికి దశలవారీగా క్రమబద్ధీకరణ అవకాశాలు కల్పిస్తుండటంతో తమ భవిష్యత్తుపై భరోసా ఏర్పడుతోందని చెబుతున్నారు. తాజా నిర్ణయంతో 1,135 మంది ఉద్యోగులకు ప్రయోజనం కలగడం ఈ ప్రక్రియలో మరో ముందడుగుగా భావిస్తున్నారు.

కారుణ్య నియామకాలతో వారసులకు ఉద్యోగావకాశాలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సింగరేణి కార్మికుల సంక్షేమానికి సంబంధించి కారుణ్య నియామకాల విధానంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. 2017లో జరిగిన సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికేఎస్) విజయం సాధించి గుర్తింపు సంఘంగా అవతరించింది. ఈ నేపథ్యంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో భారీ సమ్మేళనం నిర్వహించారు. ఆ సందర్భంగా సింగరేణి కార్మికుల తరఫున ప్రధానంగా కారుణ్య నియామకాల అంశాన్ని ప్రస్తావించారు. బోర్డు మెడికల్ అండ్ ఫిట్‌నెస్ యూనిట్ (బీఎంయూ) ద్వారా అనారోగ్య కారణాలతో అన్‌ఫిట్‌గా ప్రకటించబడిన కార్మికుల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తొలుత కార్మికుల కుమారులు, అల్లుళ్లకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించే విధానం అమల్లోకి వచ్చింది. అనంతరం కుమారులు, అల్లుళ్లతో



పాటు కుమార్తెలకు, మహిళలకు కూడా ఉద్యోగావకాశాలు కల్పించాలని కార్మిక సంఘాలు చేసిన విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సింగరేణి కార్మిక కుటుంబాల్లో వేలాది మంది మహిళలకు సైతం ఉద్యోగావకాశాలు లభించాయి. ఈ విధానం అనేక కార్మిక కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పించడంతో పాటు కుటుంబ సభ్యుల భవిష్యత్తుకు అండగా నిలిచింది.

బదిలీ పిల్లర్ నుంచి జనరల్ అసిస్టెంట్ వరకు.

సింగరేణి చరిత్రను పరిశీలిస్తే ఒకప్పుడు బదిలీ పిల్లర్, బదిలీ వర్కర్, జనరల్ మజ్దూర్ వంటి హోదాలతో కార్మికులు విధులు నిర్వహించేవారు. భూగర్భ గనుల్లో బొగ్గు ఉత్పత్తిలో వీరి పాత్ర ఎంతో కీలకంగా ఉండేది. ఇద్దరు కార్మికులు ఒక జతగా పనిచేస్తూ ఒకరు చెమ్మసుతో బొగ్గును తవ్వి తట్టల్లో నింపితే మరొకరు వాటిని సమీపంలోని టబ్బుల్లోకి ఎత్తిపోసేవారు. అనంతరం హాలర్ యంత్రాల సహాయంతో టబ్బులను గని బయటకు తరలించేవారు. అక్కడి నుంచి ఇతర కార్మికుల ద్వారా బొగ్గును నిల్వ ప్రాంతాలకు, ఆపై లారీల ద్వారా, రైల్వే వ్యాగన్ల ద్వారా వివిధ ప్రాంతాలకు రవాణా చేసేవారు. అప్పట్లో ఈ విధులు అత్యంత శ్రమతో కూడుకున్నవే కాకుండా ప్రమాదకర పరిస్థితుల్లో సాగేవి. కాలక్రమేణా గనుల్లో యాంత్రీకరణ పెరగడం, ఓపెన్‌కాస్ట్ గనుల విస్తరణతో భూగర్భ గనుల్లో సంప్రదాయ పద్ధతుల్లో బొగ్గు ఉత్పత్తి తగ్గుతూ వచ్చింది. ఈ క్రమంలో కార్మికుల విధులు, హోదాల్లోనూ మార్పులు చోటుచేసుకున్నాయి. బదిలీ పిల్లర్లుగా నియామకమైన కార్మికులు నిర్దేశిత హాజరు రోజులు పూర్తి చేసుకున్న అనంతరం జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరించబడుతున్నారు.

190, 240 మస్టర్లు పూర్తి చేస్తే అర్హత ....

యాజమాన్యం జారీ చేసిన తాజా నోటిఫికేషన్ ప్రకారం 2025 డిసెంబర్ 31వ తేదీకి ముందు ఉద్యోగంలో చేరిన వారికి ఈ విధానం వర్తిస్తుంది. భూగర్భ గనుల్లో పనిచేసే వారు ఏదైనా ఒక సంవత్సరంలో 190 అసలు హాజరు రోజులు, ఉపరితల గనుల్లో పనిచేసే వారు 240 అసలు హాజరు రోజులు పూర్తి చేయాల్సి ఉంటుంది. నిర్దేశిత అర్హతలు సాధించిన వారికి జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ కల్పిస్తారు. ఈ విధానం ద్వారా ఉద్యోగులకు స్థిరమైన హోదా, మెరుగైన వేతనాలు, ఉద్యోగ భద్రత లభించనున్నాయి.

వేతనాలు, అలవెన్సులతో పాటు ప్రత్యేక సదుపాయాలు..



జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ పొందిన వారికి మొదటి కేటగిరీ వేతనాలతో పాటు ఇతర అలవెన్సులు పెరుగుతాయి. క్యారీర్ సదుపాయం, వివిధ రకాల సెలవులు, ఎల్‌టీసీ, ఎల్‌ఎల్‌టీసీ వంటి ప్రయోజనాలు అందుబాటులోకి వస్తాయి. అంతేకాకుండా తమ నైపుణ్యాలకు అనుగుణంగా వివిధ కేటగిరీల్లో యాక్టింగ్ చేసే అవకాశం లభిస్తుంది. ఆయా కేటగిరీల్లో యాక్టింగ్ అనుభవం, సంస్థ నిబంధనల ప్రకారం పదోన్నతులు పొందే అవకాశాలు కూడా ఉంటాయి.

ఉద్యోగ భద్రతతో కుటుంబాల సంక్షేమం

సింగరేణిలో కార్మికుల సంక్షేమం అనేది కేవలం ఒక వ్యక్తికి ఉద్యోగం కల్పించడంతోనే పరిమితం కావడం లేదు. కారుణ్య నియామకాల ద్వారా అనారోగ్యంతో విధులకు దూరమైన కార్మికుల కుటుంబాలకు వారసుల రూపంలో ఉద్యోగావకాశాలు కల్పించడం, మహిళలకు సైతం ఆ అవకాశం విస్తరించడం, ఇప్పుడు జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరించడం వంటి పరిణామాలు కార్మిక కుటుంబాల ఆర్థిక భద్రతకు దోహదపడుతున్నాయి. ఉద్యోగం ద్వారా కుటుంబానికి స్థిరమైన ఆదాయం, పిల్లల చదువులు, ఆరోగ్యం, భవిష్యత్తు అవసరాలకు భరోసా లభిస్తుంది. ఈ నేపథ్యంలో 1,135 మంది జనరల్ అసిస్టెంట్ ట్రైనీల క్రమబద్ధీకరణను కేవలం ఉద్యోగ హోదా మార్పుగా కాకుండా వారి కుటుంబాల సంక్షేమానికి దోహదపడే కీలక నిర్ణయంగా కార్మిక వర్గాలు భావిస్తున్నాయి.

గుర్తింపు సంఘం విజ్ఞప్తితో సానుకూల నిర్ణయం

జనరల్ అసిస్టెంట్ ట్రైనీలను క్రమబద్ధీకరించాలని గుర్తింపు సంఘం చేసిన విజ్ఞప్తికి యాజమాన్యం సానుకూలంగా స్పందించి ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వి.సీతారామయ్య తెలిపారు . ఈ నిర్ణయంతో దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న యువ ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. మొత్తంగా సింగరేణిలో కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వారి కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడం సంస్థ భవిష్యత్తుకు, కార్మికుల జీవన ప్రమాణాల మెరుగుదలకు దోహదపడుతుందని కార్మిక వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

మండలంలో మహిళా సంఘ భవనాల నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ నవంబర్ 17(ప్రజా జ్యోతి) మండలంలోని ఎర్వ చింతల్, కొలంగూడ, బీర్నంది గ్రామాల్లో మహిళా సంఘాల భవనాల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మంగళవారం సాయంత్రం భూమిపూజలు చేశారు. ఈ భవనాల నిర్మాణానికి ఒక్కో భవనానికి రూ.10 లక్షల చొప్పున నిధులు కేటాయించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నవీన్ యాదవ్ శ్రీనివాసరెడ్డి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. సంఘ భవనాల నిర్మాణాలను జరుపుతున్న దరిమిల మహిళలు పర్యవేక్షించి సక్రమంగా జరిగిన చర్యలు తీసుకోవాలని అనంతరం భవనాలను సంఘ సమాఖ్య సమావేశాలతో పాటు వివిధ అభివృద్ధి పనులకు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కోరారు



మారుమూల గ్రామంలో విద్యా వెలుగులు..

పాలవాగులో గిరిజన ప్రాథమిక పాఠశాల ను ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా

కలెక్టర్ రాజర్షి షా కు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు..



సిరికొండ, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) మారుమూల గ్రామాల్లో విద్యాభివృద్ధికి మరింత ప్రాధాన్యం కల్పించే దిశగా పాలవాగు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం ప్రారంభించారు. సిరికొండ మండలంలోని మారుమూల గ్రామమైన పాలవాగులో పాఠశాల ప్రారంభం కావడంతో స్థానిక గ్రామస్థుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న జిల్లా కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. తమ గ్రామంలోనే గిరిజన విద్యార్థులకు ప్రాథమిక విద్య అందుబాటులోకి రావడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల అందుబాటులోకి రావడం వల్ల చిన్నారులకు విద్యాభ్యాసం సులభతరం కావడంతో పాటు మారుమూల ప్రాంతంలో విద్యాభివృద్ధికి దోహదపడుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి.

ఎంపీడీవో జి. అనిల్ కుమార్



లక్షెట్టిపేట, నవంబర్ 17(ప్రజాజ్యోతి) : లక్షెట్టిపేట మండలం దౌడేపల్లిలో మంగళవారం నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఇన్‌చార్జి ఎంపీడీవో జి. అనిల్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనుల నిర్వహణ, కూలీలకు ఎదురవుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాబ్ కార్డు కలిగిన ప్రతి నిరుపేదకు పని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కూలీలకు ఉపాధి అవకాశాలు అందేలా సంబంధిత సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వేణు, సదానందం, టీఏ రాజన్న, ఫీల్డ్ అసిస్టెంట్లు (ఎఫ్ఏ), ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తాం.

పారదర్శకతతో ప్రభుత్వ పథకాల అమలు..

జిల్లా కలెక్టర్ రాజర్షి షా..



సిరికొండ, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి పూర్తిస్థాయిలో అందించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం సిరికొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన చేయూత పింఛన్ల కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్షకు తావులేకుండా పూర్తి పారదర్శకత పాటిస్తామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్ పట్టణంలోని వివిధ కుల సంఘాల నిర్మాణాలకు శంకుస్థాపనలు

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి) ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీలోని వివిధ వార్డులో వివిధ కుల సంఘాలకు చెందిన భవనాలకు ఎమ్మెల్యేవెడ్మ భోజ్జు పటేల్ భూమి పూజలు చేశారు ఈ సందర్భంగా పట్టణంలోని బుడగ జంగం, మాల, గోసంగి, వడ్డెర కమ్యూనిటీలతోపాటు ఖురేషి కుల సంఘాలకు వివిధ సంఘాల బాధ్యులతో కలిసి పూజలు మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల సంఘాలకు హామీలు ఇచ్చిన మేరకు ప్రభుత్వం తరఫున నిధులు మంజూరు చేయించామని తెలిపారు మూడో వార్డులోని ఖురేషి కుల సంఘానికి భూపూజ సందర్భంగా వెళ్లిన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం అవార్డు కౌన్సిలర్ సాజిదా జమాల్ కురిసి ఆధ్వర్యంలో బాలసంచాలు పేలుస్తూ పూలు చల్లుతూ సాధరా స్వాగతం పలికి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అంకం రాజేందర్ రాజుర సత్యం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ జిల్లా నాయకులు దొనకేని దయానంద్ జన్నారం శంకర్ ఖానాపూర్ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు జంగిల్ శంకర్ గొర్రె గంగాధర్ మైనార్టీ అధ్యక్షులు షౌకత్ పాషా జమాల్ కురిసి లక్ష్మి పతి గౌడ్ శ్రీపాద శేషాద్రి నయీమ్ తదితరులు పాల్గొన్నారు

హోదా ఉన్నా.. సామాన్యుడిలా!

స్కూటీపై మాజీ ఎంపీ మిడియం బాబురావు పర్యటన



ఆసిఫాబాద్ నవంబర్ 17 ప్రజా జ్యోతి రాజకీయాల్లో ఉన్నత పదవులు చేపట్టినా నిరాడంబర జీవనశైలిని కొనసాగించే నాయకులు అరుదుగా కనిపిస్తుంటారు. ఈ కోవలోకే వస్తారు సీపీఎం సీనియర్ నాయకుడు, భద్రాచలం మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు. 2004 నుంచి 2009 వరకు భద్రాచలం పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసిన ఆయన ప్రస్తుతం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఆసిఫాబాద్‌లో జరగనున్న టీఏజీఎస్ రాష్ట్ర మహాసభల ఏర్పాట్ల పరిశీలనకు వచ్చిన ఆయన ఎలాంటి హడావుడి లేకుండా సాధారణ వ్యక్తుల స్కూటీపై ప్రయాణిస్తూ వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. మహాసభల ఏర్పాట్లు, పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. అటవీ హక్కుల చట్టం–2006 రూపకల్పనకు సంబంధించిన ప్రక్రియలోనూ ఆయన కీలకంగా వ్యవహరించారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారు.ప్రస్తుత రోజుల్లో స్థానిక ప్రజాప్రతినిధులు సైతం ప్రత్యేక వాహనాల్లో పర్యటిస్తున్న తరుణంలో మాజీ ఎంపీ హోదాలో ఉన్న బాబురావు సాధారణ స్కూటీపై తిరగడం పలువురిని ఆకట్టుకుంది. పదవులు, హోదాల కంటే ప్రజలతో మమేకమై పనిచేయడానికే ప్రాధాన్యమిచ్చే ఆయన నిరాడంబరత స్థానికంగా చర్చనీయాంశమైంది.

ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ కేంద్రాల్లో తనిఖీలు

ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి



ఆసిఫాబాద్, నవంబర్ 17 ప్రజా జ్యోతి ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ కేంద్రాల్లో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సదుపాయాలు, ప్రభుత్వ నిబంధనల అమలుపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఎంసీహెచ్ డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో ఉష హాస్పిటల్, లలిత హాస్పిటల్, సాయినాథ్ డయాగ్నస్టిక్ సెంటర్లను పరిశీలించారు. ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, వైద్య పరికరాల పనితీరు, రోగులకు అందిస్తున్న సేవలు, రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు.అలాగే సరిత డయాగ్నస్టిక్ సెంటర్‌లో స్కానింగ్ సేవలు, సంబంధిత రికార్డులు, పీసీపీఎన్‌డీటీ చట్టం–1994 అమలు తీరును పరిశీలించారు. స్కానింగ్ కేంద్రాల నమోదు వివరాలు, రికార్డుల ఆడిట్‌తో పాటు సిజేరియన్ ఆపరేషన్ల వివరాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అధికారులు సూచించారు. చట్ట నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో డాక్టర్ సునీల్‌తో పాటు మార్త డెమో, చంద్రకళ, శ్యామలాల్, పృథ్వి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఫిల్టర్ బెడ్ల వద్ద రాత్రి సెక్యూరిటీ ఏర్పాటు చేయాలి



రామకృష్ణాపూర్,నవంబర్ 17 (ప్రజా జ్యోతి): సివిల్ డిపార్ట్ మెంట్‌లోని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో పిట్ సెక్రటరీ రాజకుమార్ నేతృత్వంలో సూపర్వైజర్ రాకేష్ ద్వారా డీజీఎంకు వినతిపత్రం అందజేశారు. ఫిల్టర్ బెడ్లలో దొంగతనాల నివారణకు రాత్రి వేళ సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలని, పెండింగ్‌లో ఉన్న యాక్టింగ్ ప్రమోషన్లు కల్పించాలని, కార్మికులకు అవసరమైన పనిముట్లు, టార్చ్‌లైట్లు, గరం కోట్లు అందించాలని కోరారు. అలాగే ప్లే డే రోజుల్లో సూపర్వైజర్‌ను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అల్లి రాజేందర్, ఎస్. వెంకటస్వామి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

టోంకిని సిద్ధి హనుమాన్ 25వ మహా పాదయాత్ర నేపథ్యంలో, భక్తులకు పండ్లు, వాటర్ బాటిల్ లు అందజేసిన

సిర్పూర్ (టి) హెచ్.పీ గ్యాస్ డీలర్ ఖుర్షీద్ హుస్సేన్



నవంబర్17,సిర్పూర్ టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలోని టోంకిని శ్రీ సిద్ధి హనుమాన్ 25వ వార్షిక మహా పాదయాత్ర సందర్భంగా అట్టి నేపథ్యంలో వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని సిర్పూర్(టి) హెచ్పీ గ్యాస్ డీలర్ ఖుర్షీద్ హుస్సేన్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన భక్తులకు సామాజిక కార్యకర్త, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ మాజీ వార్డు సభ్యులు ఈషత్ హుస్సేన్ తో కలిసి వాటర్ బాటిళ్లు,పండ్లు పంపిణీ చేశారు.ఈ క్రమంలో అబ్దుల్ మొయిజ్, కిజార్ అహ్మద్, ముంతాజ్ అలీ, హెచ్.పీ గ్యాస్ డెలివరీ బాయ్ శ్రీకాంత్, ఆపరేటర్ షారుక్ ఖాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

ప్రతి ఇంటి కి ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలి



బోథ్, నవంబర్ 17ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ను నిర్మించుకోవాలని మండలంలోని మర్ల పెల్లి సర్పంచ్ షీలా బాయ్ ఉప సర్పంచ్ రమేష్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావ పరిస్థితులు దృశ్య ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ నీటిని వృధా చేయకుండా,వ్యక్తిగత, సామూహిక ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి అని తెలిపారు.భవిష్యత్తు లొ నీటి ఎద్దడి నీ అరికట్టడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని తెలిపారు. నీటి ప్రాముఖ్యతను గుర్తించి దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలొ ఎపిఓ జగ్దేరావు టిఎ చంద్రశేఖర్, ఎఫ్ఎ పోతున్న వార్డు సభ్యులు తుకారాం అంబాజీ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ఎందరో త్యాగమూర్తుల ప్రా ణాల అర్పితమే మన ఈ జీ వనం

సమాజహితం కోసం పాటుపడదాము

అమ్మమ్మ వయసులో...నేటి యువతకు మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అపగా హన



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 17,(ప్రజా జ్యోతి) నషాముక్త్ భారత్ లక్ష్యంగా ఏపీలోని భీమవరం నుండి న్యూఢిల్లీ వరకు 3000 కిలో మీటర్ల సైక్లింగ్ యాత్ర చేపట్టిన ఇందుకూరి విజయ లక్ష్మి ఆదిలాబాద్ చేరుకుంది. నశా ముక్త భారత్ లో భా గంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పలు ప్రైవేట్ స్కూల్, కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల జరిగే దుష్ప్ర భావాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30 సంవత్సరాల వయస్సులో ఎం తోమంది యువత గుండె పోటు రావడం, డ్రగ్స్ విని యోగం వల్ల , ఎన్నో కుటుం బాలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాయి అని మీ రందరూ,మీతో పాటు మీ చుట్టుపక్కల వారు కూడా మాదకద్రవ్యాలకు దూరం గా ఉండాలని చూడాల్సిన బాధ్యత మీ అందరి పై ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెమ్మాని రాజేశ్వరరావు, పాఠశాల డైరెక్టర్ ప్రమోద్ రెడ్డి, రెడ్ క్రాస్ సభ్యులు రాజేందర్, మావల ఎస్సై మునీర్ త దితరులు పాల్గొన్నారు.

కైలాస్ టేక్డి వార్షికోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ



బోథ్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి) మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కైలాస్ టేక్డి శివాలయ వార్షికోత్సవ పోస్టర్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పి అఖిల్ మహాజన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంత్ లింభాజీ మహారాజ్ తెలుపుతూ వచ్చేనెల ఐదు నుండి 9 వరకు వార్షికోత్సవం ను ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. లోక కళ్యాణార్థం చేపట్టే ఆ గొప్ప కార్యక్రమానికి ఉన్నతాధికారులను ఆహ్వానించి నట్లుగా తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవం తం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహా పాదయాత్ర నేపథ్యంలో సుదూర మండలాల నుండి కాలినడకన వచ్చే భక్తులకు స్వాగతంతో ఆహ్వానిస్తూ

ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి బి.అధీత

ఆధ్వర్యంలో పండ్లు వాటర్ బాటిల్ లు అందజేత



నవంబర్17, కేరమెరి ప్రజాజ్యోతి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలం పరిధిలోని లక్ష్మం పూర్ గ్రామ హాబిటేషన్ టోంకునిలోని శ్రీ సిద్ధ హనుమాన్ ఆలయ 25వ మహా పాదయాత్ర ను పురస్కరించుకొని అట్టి నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నలుమూలల నుండి కాలినడకన వచ్చే మహా పాదయాత్ర భక్తులకు స్వాగతంతో ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి బి. అధిత ఆధ్వర్యంలో భక్తులకు అరటిపండ్లు, సంత్ర పండ్లు, వాటర్ బాటిల్ లు అందజేశారు. శ్రీ సిద్ధ టోక్ని ఆలయానికి కాలినడకన పాదయాత్ర తో వచ్చేన భక్తులతో కలిసి మహా పాదయాత్ర లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రాంత ప్రజలందరికీ మంచి జరగాలని ముఖ్యంగా ఎలినినో ప్రభావంతో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్ల నుంచి రైతాంగం త్వరగా బయట పడాలని, రైతులు, ప్రజలు సుఖసంతోషా లతో,ఆరోగ్యాలతో ఉండాలని, ఎవరికి ఇలాంటి కష్టాలు రాకుండా ఆరోగ్యంగా ఉండాలని స్వామి వారిని మనస్ఫూర్తిగా వేడుకుంటూ ప్రార్థించారు.మహా పాదయాత్ర సందర్భంగా భక్తులకు పండ్ల పంపిణీ చేసిన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉచితంగా స్కూల్ బ్యాగులు, ప్లేట్ల పంపిణీ





మంచిర్యాల,17, నవంబర్ (ప్రజాజ్యోతి): విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించడంతో పాటు, వారి భవిష్యత్తుకు అండగా నిలవాలనే లక్ష్యంతో చేపట్టే సేవా కార్యక్రమాలు అభినందనీయమని మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు అన్నారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ కార్పొరేటర్ గంగవరపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏసీసీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా ఏర్పాటు చేసిన స్కూల్ బ్యాగులు, ప్లేట్లను మంగళవారం సురేఖమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి చదువులు, విద్యాభ్యాసం గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందిస్తే వారు ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన కార్పొరేటర్ వెంకటేశ్వర్లును ఈ సందర్భంగా సురేఖమ్మ అభినందించారు. అనంతరం సురేఖమ్మను స్థానిక కార్పొరేటర్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గజ్జల హేమలత, కార్పొరేటర్లు కాకుల వరలక్ష్మి, యువరాజ్, జోగుల సదానందం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవలో నాయకత్వమే కీలకం.. సుపరిపాలనకు నూతన విధానాలు



నీతి ఆయోగ్ జాతీయ వర్క్‌షాప్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 17 ,(ప్రజాజ్యోతి)ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడం, పాలనలో వినూత్న విధానాలను ప్రోత్సహించడం లక్ష్యంగా నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన తొలి జాతీయ స్థాయి 'లీడర్‌షిప్ యాస్ మిషన్' వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజాపాలనలో నాయకత్వ ప్రాధాన్యత ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, పారదర్శకత, జవాబుదారీతనం, ఉత్తమ పరిపాలనా విధానాలపై జరిగిన చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం తరపున జిల్లా పరిపాలనా అనుభవాలు, ప్రజాసేవలో అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను జాతీయ స్థాయి ప్రతినిధులతో కలెక్టర్ పంచుకున్నారు.

అథ్లెటిక్స్ కోచ్ పోస్ట్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 17,(ప్రజా జ్యోతి) గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల ఉట్నూర్ ఆదిలాబాద్ జిల్లాలో ఖాళీగా ఉన్న అథ్లె టిక్ కోచ్ పోస్ట్ కోసం అర్హు లైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ ఐ ఎస్ డిప్ల మా ఏడాది కోర్సు పూర్తి చే సిన వారు దరఖాస్తు చేసుకు నేందుకు అర్హులని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 23వ తేదీ వరకు దరఖాస్తు తో పాటు డిగ్రీ ఎన్ఐఎస్ ఇతర క్రీడా సర్టిఫికెట్లతో గతపరిచి ఉట్నూరులోని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిడి కార్యాలయంలో తమ దరఖాస్తులు అందజేయాలని ఆయన కో రారు, అదేవిధంగా నేరుగా హాజరై ఇవ్వాలేని వారు మెయిల్ ద్వారా తమ దరఖాస్తులు సర్టిఫికె ట్లు పంపవచ్చని సూచించారు.

అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా: దర్భ తండాలో పింఛన్ పత్రాల పంపిణీ



నేరడిగొండ నవంబర్ 17 (ప్రజాజ్యోతి):మండలంలోని దర్భ తండా గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్ పత్రాలను గ్రామ సర్పంచ్ ఆడే సీతారాం ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన రాథోడ్ పింకీ, ఆడే దేవరావు తదితరులకు గ్రామ సర్పంచ్ ఆడే సీతారాం పింఛన్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆడే సీతారాం మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేదలకు పింఛన్లు మంజూరు చేయడం ఎంతో సంతోషకరమని, పింఛన్లు వృద్ధులకు, దివ్యాంగులకు, ఇతర అర్హులైన వారికి ఆర్థిక భరోసాగా నిలుస్తాయని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాహుల్, గ్రామస్థులు రాథోడ్ ఉత్తమ్, ఆడే వసంత్ రావు, ఆడే విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొమురంభీం కుటుంబాన్ని పరామర్శించిన అల్ ఇండియా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి అదిత



నవంబర్ 17,కేరమేరి ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్లో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కొమురం భీం మనవడు కొమురం భీంరావు కుటుంబ సభ్యులను మంగళవారం అల్ ఇండియా మహిళా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి అదిత పరామర్శించారు.సిర్పూర్ (యు) మండలంలోని పెద్దదోభా గ్రామానికి చేరుకున్న ఆమె,మృతుడి కుటుంబ సభ్యులను కలిసి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని, అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కొమురం సోనేరావు, కొమురం జంగుతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

మెడికల్ బోర్డు, డిపెండెంట్ ఉద్యోగాలు, రూ.60 వేల కోట్ల బకాయిల సాధనకు నేటి నుంచి నిరాహార దీక్షలు

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం, ప్రభుత్వ నిర్లక్ష్యం

నవంబర్ 18, 19 తేదీల్లో జీఎం కార్యాలయాల ఎదుట దీక్షలకు ఏఐటీయూసీ పిలుపు

మంచిర్యాల, 17,నవంబర్ (ప్రజాజ్యోతి):సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం, మెడికల్ బోర్డు నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాల భర్తీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన సుమారు రూ.60 వేల కోట్ల బకాయిల సాధన కోసం నవంబర్ 18, 19 తేదీల్లో అన్ని ఏరియాల జీఎం కార్యాలయాల ఎదుట నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రకటించింది. ఈ దీక్షల్లో వేలాది మంది కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పెరగడం వల్ల కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని, కుదిరిన ఒప్పందాల అమలులోనూ తీవ్ర జాప్యం జరుగుతోందని యూనియన్ ఆరోపించింది. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ బోర్డుపై ఏసీబీ కేసు నమోదు చేసి విచారణ చేపట్టడంతో ఏడాదికి పైగా మెడికల్ బోర్డు నిర్వహణ నిలిచిపోయిందని పేర్కొంది. 27-08-2026న జరిగిన ఒప్పందం ప్రకారం ప్రతి నెలా మెడికల్ బోర్డు నిర్వహించేందుకు యాజమాన్యం అంగీకరించినప్పటికీ, మూడు నెలలపాటు నిర్వహించిన అనంతరం తిరిగి నిలిపివేశారని తెలిపింది. మెడికల్ బోర్డు కొత్తగూడెంలో నిర్వహించడమే కాకుండా, అన్ని ఏరియాల్లో అర్హులైన కార్మికులకు వైద్యపరమైన ఇన్వాలిడేషన్ కల్పించాలని డిమాండ్ చేసింది. 29-01-1981న ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొమురయ్యతో జరిగిన ఒప్పందం ప్రకారం రెండేళ్ల సర్వీసు ఉన్న కార్మికులు దరఖాస్తు చేసుకుంటే మెడికల్ బోర్డు ద్వారా అన్‌ఫిట్ చేసి వారి వారసులకు ఉద్యోగాలు కల్పించే విధానం అమలులో ఉండేదని గుర్తుచేసింది.అలాగే తొమ్మిది నెలలుగా వొకేషనల్ ట్రైనింగ్ సెంటర్ (వీటీసీ) ఆర్డర్ల కోసం ఎదురుచూస్తున్న డిపెండెంట్లకు 27-08-2026 ఒప్పందం ప్రకారం నెల రోజుల్లో ఆర్డర్లు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, రాజకీయ కారణాలతో జాప్యం చేస్తున్నారని ఆరోపించింది. గతంలో జీఎం కార్యాలయాల్లోనే వీటీసీ ఆర్డర్లు ఇచ్చేవారని, ప్రస్తుతం రాజకీయ నాయకుల చేతుల మీదుగా అందించాలనే నిర్ణయంతో నిరుద్యోగ వారసులు నెలల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని పేర్కొంది. గతంలో మెడికల్ బోర్డులో 60 నుంచి 70 శాతం మంది కార్మికులను అన్‌ఫిట్ చేసి డిపెండెంట్లకు ఉద్యోగాలు కల్పించేవారని, ప్రస్తుతం ఆ సంఖ్య 10 నుంచి 12 శాతానికి పడిపోయిందని యూనియన్ ఆవేదన వ్యక్తం చేసింది. సింగరేణి నుంచి జెన్‌కో తీసుకున్న బొగ్గుకు సుమారు రూ.23 వేల కోట్లు, సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి ట్రాన్స్‌కో తీసుకున్న విద్యుత్తుకు సుమారు రూ.37 వేల కోట్లు కలిపి మొత్తం రూ.60 వేల కోట్ల వరకు బకాయిలు చెల్లించాల్సి ఉందని యూనియన్ పేర్కొంది. ఈ బకాయిలు విడుదల కాకపోవడంతో ఓపెన్‌కాస్ట్ గనుల్లో అవసరమైన డంపర్లు, డోజర్లు, డ్రిల్ మిషన్లు, పంపులు వంటి యంత్ర పరికరాలను కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడిందని, ఫలితంగా ప్రైవేటు కాంట్రాక్టర్లకు పనులు అప్పగించాల్సి వస్తోందని ఆరోపించింది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బొగ్గు, విద్యుత్ సరఫరాకు సంబంధించిన బకాయిలు ఎప్పటికప్పుడు చెల్లించేవారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు రూ.26 వేల కోట్లు బకాయి పెట్టిందని యూనియన్ తెలిపింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగిస్తోందని, బకాయిలు చెల్లించకపోగా సింగరేణి నుంచి సీఆర్ఎస్, డీఎంఎఫ్‌టీ నిధుల పేరుతో ఏటా వేల కోట్ల రూపాయలు తీసుకుంటోందని విమర్శించింది. కార్మికుల ప్రయోజనాల కంటే రాజకీయ నాయకుల ప్రయోజనాలకే యాజమాన్యం ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఆగస్టు 27న కుదిరిన ఒప్పందంలోని మూడు పేర్ల సమస్య పరిష్కారం, సొంత ఇంటి పథకం అమలు, మెడికల్ బోర్డు పునరుద్ధరణ, పెండింగ్ డిపెండెంట్లకు వీటీసీ ఆర్డర్ల జారీ, సీనియర్ ఎంఎస్‌లకు ఓఎం ప్రమోషన్లు, ఎన్ఓసీ సమస్య పరిష్కారం, పెర్క్స్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్ సర్క్యులర్ జారీ, సహజ మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా సర్క్యులర్ విడుదల, డిస్మిస్ అయిన కార్మికులకు మరో అవకాశం కల్పించడం, సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని అరికట్టడం వంటి డిమాండ్లను యూనియన్ ముందుకు తెచ్చింది.ఈ సమస్యలన్నింటి పరిష్కారం కోసం నవంబర్ 18, 19 తేదీల్లో అన్ని ఏరియాల జీఎం కార్యాలయాల ఎదుట చేపట్టనున్న నిరాహార దీక్షల్లో కార్మికులు, డిపెండెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యంగా తమ హక్కుల సాధనకు ఉద్యమించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి చేసింది.



సిపిఎస్ రద్దు చేసి.. ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి!

--?సామూహిక సెలవుతో ఉపాధ్యాయుల నిరసన.. తహసీల్దార్‌కు వినతిపత్రం

--?మేనిఫెస్టో హామీని నిలబెట్టుకోవాలి: సిపిఎస్ ఉద్యోగుల డిమాండ్

నేరడిగొండ నవంబర్ 17 (ప్రజాజ్యోతి): ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగుల పదవీ విరమణ జీవితానికి ఆర్థిక భరోసా కల్పించే పాత పెన్షన్ విధానం ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని మండల సిపిఎస్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండలంలోని సిపిఎస్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ నిరసనను ఐక్యంగా తెలియజేస్తూ సామూహిక సెలవు పాటించారు. అనంతరం తహసిల్దార్ కలీం ను కలిసి తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించి సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగుల పదవీ విరమణ అనంతర ఆర్థిక భద్రతపై నెలకొన్న ఆందోళనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని త్వరితగతిన అమలు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని తమ వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు


ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెన్నూరు నియోజకవర్గంలో 1,253 మందికి కొత్తగా చేయూత పింఛన్లు

పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి వివేక్ వెంకటస్వామి

చెన్నూరు నియోజకవర్గం, నవంబర్ 17 (ప్రజాజ్యోతి): పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మంగళవారం చెన్నూరు నియోజకవర్గంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. చెన్నూరులోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో చెన్నూరు, కోటపల్లి మండలాలతో పాటు చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలోని 1,253 మంది నూతన లబ్ధిదారులకు చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.

ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంట్రాక్టర్ల ద్వారా ఇళ్ల నిర్మాణాలు చేపట్టే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు.

చెన్నూరును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

చెన్నూరు పట్టణంలోని పోచమ్మ ఆలయ అభివృద్ధి పనులు రూ. 2 కోట్లతో కొనసాగుతున్నాయని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో చెన్నూరును ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. జైపూర్ మండలం శివ్వారం సమీపంలో మొసళ్ల పార్కు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. మరో రెండు రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభించనున్నారని వెల్లడించారు. వచ్చే వారంలో చెన్నూరు పట్టణంలో బస్ డిపో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న జోడువాగుల వద్ద రోడ్డు నిర్మాణానికి రూ. 100 కోట్ల నిధులు మంజూరయ్యేలా ఎంపీ గడ్డం వంశీకృష్ణ కృషి చేశారని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని చెప్పారు.



సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు సుమారు రూ. 1,200 ఆదా అవుతోందని మంత్రి వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు మూడేళ్లలో ఆర్టీసీకి రూ. 12 వేల కోట్లు చెల్లించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ. 2,500 కోట్లు అందించామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తున్నామని, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. టామ్‌కామ్ ద్వారా నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సోమనపల్లి గ్రామంలో రూ. 250 కోట్ల వ్యయంతో 2,500 మంది విద్యార్థులకు సరిపడేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదాతగా నిలిచిన అశ్విన్ రెడ్డి!

నేరడిగొండ, నవంబర్ 17 (ప్రజాజ్యోతి): ప్రాంతాలు, పరిచయాలకు అతీతంగా ఆపదలో ఉన్న ఒక విశ్రాంత సైనికాధికారికి రక్తదానం చేసి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఏలేటి అశ్విన్ రెడ్డి తన మానవత్వాన్ని చాటుకున్నారు. డెహ్రాడూన్‌కు చెందిన విశ్రాంత సీఆర్పీఎఫ్ అధికారి సంజయ్ కుమార్ తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో, మెరుగైన వైద్యం కోసం ఎయిర్‌లిఫ్ట్ ద్వారా హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న ఆయనకు అత్యవసరంగా రక్తం అవసరమైంది. విషయం తెలుసుకున్న అశ్విన్ రెడ్డి ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి చేరుకుని స్వయంగా రక్తదానం చేశారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, మనం చేసే చిన్న సాయం మరొకరి ప్రాణాలను నిలబెడుతుందని ఈ సందర్భంగా అశ్విన్ రెడ్డి పేర్కొన్నారు. సరైన సమయానికి స్పందించి తమ కుటుంబ సభ్యుడి ప్రాణాలు కాపాడినందుకు సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



చెన్నూరు అభివృద్ధికి రూ.800 కోట్లతో బాటలు

అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం: మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి

1,223 మందికి కొత్త చేయూత పింఛన్లు పంపిణీ.. 78 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు

రూ.3.30 కోట్లతో బీసీ బాలికల సంక్షేమ వసతి గృహం ప్రారంభం

వచ్చే వారంలో చెన్నూరుకు ఆర్టీసీ బస్ డిపో.. 68 బస్సులు అందుబాటులోకి

చెన్నూరు, నవంబర్ 17 (ప్రజాజ్యోతి): చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సుమారు రూ.800 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. మంగళవారం చెన్నూరు పట్టణంలోని బాలాజీ గార్డెన్స్‌లో చెన్నూరు అర్బన్, చెన్నూరు మున్సిపాలిటీ, కోటపల్లి మండల పరిధిలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి మంత్రి హాజరై లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చెన్నూరు అర్బన్ పరిధిలో 509 మంది, చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలో 257 మంది, కోటపల్లి మండల పరిధిలో 457 మంది కలిపి మొత్తం 1,223 మందికి కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. పేదలకు పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు.

పర్యాటక కేంద్రంగా చెన్నూరు

కొండపోశమ్మ ఆలయ పరిసరాల్లో భక్తుల సౌకర్యార్థం రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. మహిళలు, భక్తుల కోసం మరుగుదొడ్లు, మూత్రశాలలు, వంట చేసుకునే సదుపాయాలు కల్పిస్తామన్నారు. చెన్నూరులోని శివాలయ అభివృద్ధికి రూ.17 కోట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. కొండపోశమ్మ ఆలయం, శివాలయం, జైపూర్ క్రొకడైల్ పార్కును అనుసంధానం చేసి చెన్నూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు.

రోడ్లు, తాగునీటి పనులకు భారీగా నిధులు

నియోజకవర్గంలోని గ్రామాలు, పట్టణాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. గోదావరి పుష్కరాల అభివృద్ధికి రూ.70 కోట్లు, పంచాయతీరాజ్ హామ్ రోడ్లకు రూ.83 కోట్లు, ఆర్‌అండ్‌బీ రోడ్లకు రూ.63 కోట్లు మంజూరైనట్లు వివరించారు. అమృత్ పథకం కింద చెన్నూరులో రూ.30 కోట్లు, క్యాతనపల్లిలో రూ.40 కోట్లు, మందమర్రిలో రూ.30 కోట్లతో ఇంటింటికీ తాగునీటి సరఫరా పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.జోడువాగు రహదారి అభివృద్ధికి రూ.100 కోట్లతో కొత్త రహదారి మంజూరైందని, టెండర్ ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. చెన్నూరు పట్టణ రహదారి విస్తరణకు వ్యాపారులు స్వచ్ఛందంగా స్థలాలు వదులుకోవడం అభినందనీయమన్నారు. రెండు నెలల్లో రోడ్డు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పరిశ్రమలతో యువతకు ఉపాధి అవకాశాలు

చెన్నూరు ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే 850 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఉండగా, అదనంగా 1,250 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. వచ్చే ఏడాదిలో పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రామకృష్ణాపూర్ ఓపెన్‌కాస్ట్ పరిధిలో కొత్త బొగ్గు గనికి అనుమతులు తీసుకొస్తున్నామని, అటవీ అనుమతులు పూర్తయిన తర్వాత ఆరు నెలల్లో గని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీనివల్ల స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ అందించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు.

విద్య, వైద్య రంగాలకు పెద్దపీట

చెన్నూరు డిగ్రీ కళాశాలలో రూ.2 కోట్లతో, ఇంటర్మీడియట్ కళాశాలలో రూ.1.40 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, 100 పడకల ఆసుపత్రిలో 20 మంది వైద్యులతో వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. కొత్త ఆసుపత్రిలో కార్డియాలజీ యూనిట్, అత్యవసర వైద్య విభాగం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

సోమన్‌పల్లిలో సుమారు రూ.200 కోట్లతో 2,500 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి, క్రీడా సదుపాయాలతో సమీకృత పాఠశాల నిర్మిస్తున్నామని తెలిపారు.

చెన్నూరుకు ఆర్టీసీ డిపో

చెన్నూరు ప్రజల రవాణా సౌకర్యార్థం వచ్చే వారంలో ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ డిపో ద్వారా సుమారు 68 బస్సులు అందుబాటులోకి వస్తాయని, మారుమూల గ్రామాలకు కూడా బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఒక్కో గ్రామానికి ఇప్పటికే రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు పనులు మంజూరు చేశామని చెప్పారు. రాబోయే రెండేళ్లలో అదనంగా రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు అభివృద్ధి పనులు మంజూరు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

1,223 మందికి పింఛన్లు.. 78 మందికి చెక్కులు

అనంతరం 78 మంది కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు మంత్రి, కలెక్టర్ చెక్కులు పంపిణీ చేశారు.

బీసీ బాలికల వసతి గృహం ప్రారంభం

చెన్నూరు పట్టణంలో రూ.3.30 కోట్ల వ్యయంతో నిర్మించిన వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ వసతి గృహాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ వసతి గృహంలో 120 మంది విద్యార్థినులకు వసతి కల్పించేలా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బీసీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ముదిరాజ్ కమ్యూనిటీ భవనానికి రూ.50 లక్షలు, మున్నూరు కాపు సంఘానికి రెండు విడతల్లో రూ.30 లక్షలు, రూ.20 లక్షలు, పద్మశాలి సంఘానికి రూ.15 లక్షలు, విశ్వబ్రాహ్మణ సంఘానికి రూ.30 లక్షలు, గౌడ సంఘానికి రూ.30 లక్షలు, మైనారిటీలకు రూ.50 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. యాదవ సంఘ భవన నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు.

అర్హులందరికీ పింఛన్లు అందిస్తాం: కలెక్టర్

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న వివరాల ఆధారంగా చేయూత పింఛన్ల దరఖాస్తులను పునఃపరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఆస్తులు, భూములు, విద్యుత్ వినియోగం తదితర అంశాలపై సందేహాలున్న



దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. దివ్యాంగుల కోసం సదరం వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న అర్హులకు నిబంధనల ప్రకారం పింఛన్లు అందిస్తామని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను లబ్ధిదారులు పాటించాలని సూచించారు. జియో ట్యాగింగ్, ఫొటోలు, ఉపగ్రహ చిత్రాల ద్వారా నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగిందని, విద్యార్థులకు మెరుగైన వసతి, భోజనం, తాగునీరు, మరుగుదొడ్లు వంటి సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. కోటపల్లి, జైపూర్, చెన్నూరు, భీమారం తదితర ప్రాంతాల్లో పాఠశాలలు, వసతి గృహాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి పనులు చేపడుతున్నట్లు వివరించారు. పదో తరగతిలో ప్రస్తుతం 98 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నామని, 100 శాతం ఫలితాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ, చెన్నూరు, కోటపల్లి మండలాల ఎంపీడీవోలు అజ్మత్ అలీ, నాగేశ్వరరెడ్డి, చెన్నూరు డీటీ సనత్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.